

విజన్ పక్షం

PRGI.TGBIL/26/A0206



కొడంగల్ టెండర్లలో పొంగులేటి కంపెనీకి లబ్ధి: కేటీఆర్

సంపుటి:-01, సంచిక:-162, మంగళవారం 10-11-2026, పేజీలు:-4, వెల: 2/-, ఎడిటర్:- ఎల్లని రాజేశ్వర్ గౌడ్ , పబ్లిషర్స్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్

హైదరాబాద్‌పై కాలుష్య పంజా
ఢిల్లీతో పోటీపడుతున్న భాగ్యనగరం!


- హైదరాబాద్‌ను వణికిస్తున్న వాయు కాలుష్యం
- ప్రమాదకరంగా 410కి చేరిన ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్
- ఐటీ కారిడార్‌లోని పలు ప్రాంతాల్లో అత్యధిక కాలుష్యం
- సాధారణం కంటే నాలుగు రెట్లు పెరిగిన పీఎం 2.5 స్థాయిలు
- వాహనాలు, నిర్మాణాలే ప్రధాన సమస్యగా గుర్తింపు



ఒకప్పుడు ప్రశాంత వాతావరణానికి చిరునామాగా ఉన్న హైదరాబాద్ నగరం ఇప్పుడు వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. దేశ రాజధాని ఢిల్లీని తలపించేలా గాలి నాణ్యత అత్యంత

ప్రధాని మోదీతో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కీలక ఫోన్ సంభాషణ

- చర్చలు మరియు దౌత్య మార్గాల ద్వారానే సమస్య పరిష్కారమవుతుందని స్పష్టం చేసిన పీఎంఓ
- శాంతి స్థాపనకు అవసరమైన అన్ని చర్యలకు సహకరించేందుకు భారత్ సిద్ధమని వెల్లడి
- యుద్ధాన్ని ముగించేలా ఇతర దేశాల నేతలతో భారత్ చర్చలు జరపాలని కోరిన జెలెన్‌స్కీ
- ఆహార భద్రత, ఇంధన రక్షణపై అన్ని పక్షాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు జైశంకర్ స్పష్టీకరణ



పట్నం నరేందర్‌రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారు

- కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- పార్టీ కార్యకర్త అంత్యక్రియలకు వెళుతుండగా పరిగి వద్ద అడ్డుకున్న వైనం
- రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ముందస్తుగా అరెస్టు చేసినట్లు వెల్లడి



కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత పట్నం నరేందర్‌రెడ్డి

ఎల్‌నినో కరువు.. రైతులకు ప్రీజాబలం!

- సంక్రాంతి తర్వాత గ్రామాల్లోకి సీఎం రేవంత్
- ఎనిమిది నెలలు గడ్డుకాలమేనా..? ఆరుతడి పంటల సాగుకు పిలుపు
- కాళేశ్వరం, గోదావరి జలాలపై అసెంబ్లీలో ప్రత్యేక చర్చకు సిద్ధం
- రైతుకు కావాల్సింది భరోసా మాత్రమే కాదు.. తక్షణ కార్యాచరణ!



తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో ఎదురుకాబోయే వర్షాభావ పరిస్థితులు ప్రభుత్వానికి, రైతాంగానికి సవాలుగా మారుతున్నాయి. ఇప్పటికే వర్షపాతం లోటు, జలాశయాల్లో తగ్గుతున్న నీటి నిల్వలు, భూగర్భ జలాలపై ఒత్తిడి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిస్తేనే అభివృద్ధి సాధ్యం

- కరీంనగర్‌లో రూ.4 కోట్ల అర్బన్ డెవలప్‌మెంట్ పనులకు శంకుస్థాపన
- కేంద్రమంత్రి బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్ సంయుక్తంగా ప్రారంభం
- కరీంనగర్ డంప్ యార్డు సమస్యను పరిష్కరిస్తామని మంత్రుల హామీ



ఎన్విడియా చీఫ్ వివాదంపై సర్వత్రా చర్చ



- నెట్టింట హల్‌చల్ చేస్తున్న మస్క్ పాత వ్యాఖ్యలు
- చైనా గూఢచారితో సంబంధాల ఆరోపణల నేపథ్యంలో ఎన్విడియా సీఈవోపై విచారణ
- సంస్థ రహస్యాలు లేదా జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లలేదన్న ఎన్విడియా బోర్డు
- అమెరికా ఏఐ నాయకత్వానికి హువాంగ్ ఎంతో కీలకమంటూ మద్దతు తెలిపిన మస్క్

ప్రముఖ చిప్‌మేకర్ ఎన్విడియా కో-ఫౌండర్, సీఈవో జెన్సన్ హువాంగ్ వివాహేతర సంబంధం

ఇరాన్‌పై మరోసారి దాడి చేస్తారా? ట్రంప్ సమాధానం ఇదే

- ఇరాన్‌పై కొత్త దాడులు జరిగే అవకాశం తక్కువన్న ట్రంప్
- అణు ఒప్పందం, హర్మూజ్ జలసంధిపై చర్చలు కీలకమని వ్యాఖ్య
- మూడు విమాన వాహక నౌకలు యుద్ధానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడి
- ఇరాన్‌లో 38 వంతెనలు, విద్యుత్ కేంద్రాలు తమ లక్షాల పరిధిలో ఉన్నట్లు ప్రకటన
- ఉద్రిక్తతల తగ్గింపునకు గల్ఫ్ దేశాల దౌత్య ప్రయత్నాలు



ఇరాన్‌పై మరోసారి యుద్ధం చేయాల్సిన అవసరం రాకపోవచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభిప్రాయపడ్డారు. అణు కార్యక్రమం, హర్మూజ్ జలసంధి పునఃప్రారంభంపై చర్చలు సానుకూలంగా సాగితే

బంగ్లాదేశ్ తిరిగెళ్లేందుకు షేక్
హసీనా తొలి అడుగు

కొత్త పాస్‌పోర్టు కోసం దరఖాస్తు!




- షేక్ హసీనా తిరిగి స్వదేశానికి వెళ్లేందుకు ప్రయత్నాలు
- కొత్త పాస్‌పోర్టు, జాతీయ గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు
- ఢిల్లీలోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయానికి ఆమె తరపు న్యాయవాదుల లేఖ
- పాస్‌పోర్టు అవసరం లేదని, భారత్ ఆమెను అప్పగించాలంటున్న బంగ్లా ప్రభుత్వం

భారత్‌లో ఉంటున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా తిరిగి స్వదేశానికి

మేం ప్రజలను నమ్మకున్నాం వాళ్లు నేరాలను నమ్మకున్నారు


- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారని తెలిపిన సీఎం
- తమ సుపరిపాలన, అభివృద్ధి పనులకే ఈ విజయం నిదర్శనమని వెల్లడి
- గొడ్డలి పార్టీ హింసా రాజకీయాలను ప్రజలు పూర్తిగా తిరస్కరించారని విమర్శ
- ఎన్నికలను అడ్డుకునేందుకు విపక్షం చేసిన కుట్రలను సుప్రీంకోర్టు తిప్పికొట్టిందన్న సీఎం
- తుపానుల సమయంలోనూ ప్రజాసేవకే ప్రాధాన్యమిచ్చామన్న చంద్రబాబు



స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సాధించిన అఖండ విజయం తమ సుపరిపాలనకు, అభివృద్ధికి ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రతి పౌరుడికి భద్రత కల్పిస్తూ, భరోసా

2028 డిసెంబర్ నాటికి కొడంగల్‌కు కృష్ణమ్మ నీళ్లు!

- పోలేపల్లి ఎల్లమ్మ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి ప్రతిజ్ఞ
- పాలమూరు వలసలకు చరమగీతం పాడుతాం
- రూ.9,053 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం
- ఎల్‌నినోను ఎదుర్కొందాం.. ఆరుతడి పంటలు సాగు చేద్దాం
- సంక్రాంతి తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ప్రజాబలం



దశాబ్దాలుగా కరువు కాటకాలతో అల్లాడుతూ, వలసల జిల్లాగా పేరుపొందిన పాలమూరు ప్రాంతానికి కొత్త దిశ చూపిస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. 2028 డిసెంబర్ నాటికి కృష్ణానది జలాలతో కొడంగల్ భూములను తడిపి పచ్చని పంటలు పండించే బాధ్యత తనదేనని పోలేపల్లి ఎల్లమ్మ అమ్మవారి సాక్షిగా మాటిచ్చారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను ఒకవైపు చెల్లిస్తూనే, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూ తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ అభివృద్ధి చెందిన రాష్ట్రంగా

పట్నం నరేందర్‌రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారు

మొదటిపేజీ తరువాయి – అరెస్టును ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. పార్టీ కార్యకర్త అంత్యక్రియలకు హాజరయ్యేందుకు వెళుతున్న నాయకుడిని పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకోవడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. వికారాబాద్ జిల్లా పరిగి సమీపంలోని బహార్‌పేట్ చౌరస్తా వద్ద పోలీసులు పట్నం నరేందర్‌రెడ్డి వాహనాన్ని అడ్డుకుని ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఆయన కోస్గిలో మరణించిన ఓ బీఆర్ఎస్ కార్యకర్త అంత్యక్రియలకు వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ ప్రాంతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఉన్నందున, ముందస్తు జాగ్రత్త చర్యగానే నరేందర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. ఈ అరెస్టుతో ఆగ్రహించిన బీఆర్ఎస్ కార్యకర్తలు పోలీసు వాహనాన్ని చుట్టుముట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై కేటీఆర్ స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "పరామర్శించేందుకు వెళుతున్న నాయకుడిని అరెస్టు చేయాల్సిన అవసరం ఏముంది? బాధిత కుటుంబానికి అండగా నిలవడం కూడా ఇందిరమ్మ రాజ్యంలో నేరమైందా? నిర్బంధాలతో ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేయడమే కాంగ్రెస్ పార్టీ పాలనగా మార్చుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు బీఆర్ఎస్ ఏమాత్రం భయపడదు. ప్రజల, కార్యకర్తల పక్షాన పోరాటం కొనసాగుతుంది. పట్నం నరేందర్‌రెడ్డిని ఎలాంటి షరతులు లేకుండా విడుదల చేయాలి" అని డిమాండ్ చేశారుమరోవైపు, పట్నం నరేందర్‌రెడ్డి అరెస్టును మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కూడా ఖండించారు. ప్రతిపక్ష నేతలను అకారణంగా నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని పార్టీ నేతలు స్పష్టం చేశారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిస్తేనే అభివృద్ధి సాధ్యం

మొదటిపేజీ తరువాయి – కరీంనగర్ జిల్లాలో రూ.4 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పట్టణాభివృద్ధి (అర్బన్ డెవలప్‌మెంట్) పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కలిస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. నగరంలో ప్రధాన సమస్యగా మారిన డంప్ యార్డ్ అంశాన్ని త్వరలోనే పరిష్కరిస్తామని, దీనిపై ఎవరూ అనవసర వివాదాలు చేయవద్దని సూచించారు. అభివృద్ధి పనులకు కొందరు కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. కాంట్రాక్టర్లను భయపెడితే పనులు కావని, కరీంనగర్ పేరును సర్వనాశనం చేయాలని చూసే నీచ రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని హితవు పలికారు. చిల్లర వేషాలు వేస్తే ప్రజలు ఊరుకోరని, పనులను అడ్డుకుంటే తాము చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, కరీంనగర్ డంప్ యార్డ్ సమస్య ఇప్పటిది కాదని, దీని పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం సైతం హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. తమకు ఎన్నికల వరకే రాజకీయాలని, ఆ తర్వాత ప్రజా సంక్షేమమే ముఖ్యమని పేర్కొన్నారు. దీంతో పాటు సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


ఎన్విడియా చీఫ్ వివాదంపై సర్వత్రా చర్చ

మొదటిపేజీ తరువాయి – వ్యవహారం అంతర్జాతీయ టెక్ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఆయన విదేశీ గూఢచర్య ఉచ్చులో పడ్డారన్న ఆరోపణలు వెల్లువెత్తడంతో ఎన్విడియా డైరెక్టర్ల బోర్డు స్వతంత్ర విచారణకు ఆదేశించింది. చైనా నిఘా వర్గాలతో సంబంధాలున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అలీస్ హువాంగ్ అనే మహిళతో తనకు సంబంధం ఉన్నట్లు వార్తలు రావడంతో జెన్సన్ హువాంగ్ ఉద్యోగులకు ఒక లేఖ రాశారు. తాను భార్యకు ద్రోహం చేశానని, తన ప్రవర్తన కుటుంబానికి బాధ కలిగించిందని పేర్కొంటూ క్షమాపణలు తెలిపారు. ఈ వ్యవహారం వల్ల అమెరికా జాతీయ భద్రతకు గానీ, ఎన్విడియా గోప్యతా అంశాలకు గానీ ఎలాంటి విఘాతం కలగలేదని బోర్డు ప్రాథమికంగా భావిస్తోంది. అయినప్పటికీ, వాస్తవాలను నిగ్గుతేల్చేందుకు స్వతంత్ర న్యాయ నిపుణుల సాయంతో ప్రత్యేక కమిటీ ద్వారా విచారణ జరుపుతామని కంపెనీ స్పష్టం చేసింది. ప్రస్తుతానికి హువాంగ్ నాయకత్వంపై తమకు పూర్తి నమ్మకం ఉందని బోర్డు పేర్కొంది. ఈ వివాదం తెరపైకి రావడంతో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ గతంలో చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో మళ్లీ చర్చనీయాంశంగా మారాయి. సిలికాన్ వ్యాలీ సమాచారాన్ని రాబట్టేందుకు కొందరు గూఢచారులు ట్రాప్‌లు వేస్తున్నారన్న వార్తలపై 2025 అక్టోబర్‌లో మస్క్ స్పందిస్తూ.. "ఎవరైనా మహిళ అత్యంత ఆకర్షణీయంగా కనిపిస్తే, నువ్వు గూఢచర్యానికి ఒక సాధనంగా మారావని అర్థం" అంటూ చమత్కరించారు. ఆ పాత పోస్ట్ ప్రస్తుతం విపరీతంగా ట్రెండ్ అవుతోంది. మరోవైపు, హువాంగ్ చేసిన పని వివాదాస్పదమైనప్పటికీ, అమెరికా కృత్రిమ మేధ (ూ×) ఆధిపత్యానికి ఆయన ఎంతో అవసరమని పేర్కొన్న ఒక పోస్ట్‌కు మస్క్ మద్దతు పలికారు.

బంగ్లాదేశ్ తిరిగెళ్లేందుకు షేక్ హసీనా తొలి అడుగు

మొదటిపేజీ తరువాయి – వెళ్లేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. డిసెంబర్‌లో బంగ్లాదేశ్‌కు చేరుకోవాలన్న లక్ష్యంతో కొత్త పాస్‌పోర్టు, జాతీయ గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు ఢిల్లీలోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయానికి ఆమె తరఫు న్యాయవాదులు లేఖ రాశారు. అయితే హసీనాను స్వదేశానికి రప్పించేందుకు పాస్‌పోర్టు అవసరం లేదని, భారత్ ఆమెను అప్పగించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం పట్టుబడుతోంది. దీంతో ఈ వ్యవహారం మరోసారి ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన చర్చకు దారితీసింది. రాయిటర్స్ కథనం ప్రకారం.. హసీనా తరఫు న్యాయవాదులు సోమవారం ఢిల్లీలోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయానికి లేఖ పంపారు. గతంలో ఆమె పాస్‌పోర్టు, జాతీయ గుర్తింపు కార్డులను బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం రద్దు చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కొత్త పత్రాలు జారీ చేయాలని కోరారు. వీలైనంత త్వరగా దరఖాస్తును పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. 2024 ఆగస్టులో విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో అధికారం కోల్పోయిన తర్వాత హసీనా భారత్‌కు వచ్చారు. అప్పటి నుంచి ఆమె ఇక్కడే ఉంటున్నారు. హసీనాకు కొత్త పాస్‌పోర్టు జారీ చేయాల్సిన అవసరం లేదని బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ సహాయ మంత్రి హుమాయున్ కబీర్ స్పష్టం చేశారు. భారత్‌తో ఉన్న ఒప్పందం ప్రకారం ఆమెను తమకు అప్పగించాలని కోరారు. మరోవైపు న్యాయశాఖ మంత్రి ఎం.డి. అసదుజ్జమాన్ కూడా ఇదే వైఖరిని వెల్లడించారు. ఈ ప్రక్రియ చట్టబద్ధంగా సాగుతుందని తెలిపారు. 2024లో నిరసనల అణచివేతకు సంబంధించిన మానవత్వానికి వ్యతిరేక నేరాల కేసులో బంగ్లాదేశ్ ప్రత్యేక న్యాయస్థానం 2025 నవంబరులో హసీనాను దోషిగా నిర్ధారించి మరణశిక్ష విధించిన విషయం తెలిసిందే. ఈ తీర్పును ఆమె తిరస్కరిస్తున్నారు. డిసెంబర్‌లో స్వదేశానికి తిరిగి వెళ్లి కోర్టు ఎదుట లొంగిపోవాలన్నది ఆమె ప్రణాళిక. ఈ పరిణామం భారత్-బంగ్లాదేశ్ సంబంధాలపైనా ప్రభావం చూపే అవకాశముంది.

ఇరాన్‌పై మరోసారి దాడి చేస్తారా? ట్రంప్ సమాధానం ఇదే



మొదటిపేజీ తరువాయి – కొత్తగా సైనిక దాడులు చేసే అవకాశాలు చాలా తక్కువని చెప్పారు. అయితే అమెరికాతో బలమైన ఒప్పందానికి ఇరాన్ అంగీకరించకపోతే మాత్రం మరోసారి సైనిక చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. సీఎన్ఎన్‌కు ఆదివారం ఇచ్చిన 20 నిమిషాల ఫోన్ ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. చర్చలు ముందుకు సాగితే యుద్ధం అవసరం ఉండకపోవచ్చని పలుమార్లు స్పష్టం చేశారు. ఇప్పటికే ఇరాన్‌పై అమెరికా సైనికంగా, ఆర్థికంగా తీవ్ర ప్రభావం చూపిందని పేర్కొన్నారు. ఇరాన్‌లో ద్రవ్యోల్బణం 301 శాతానికి చేరిందని వ్యాఖ్యానించారు. మరోవైపు అవసరమైతే ఇరాన్‌పై మళ్లీ దాడులు చేసేందుకు అమెరికా సైన్యం సిద్ధంగా ఉందని ట్రంప్ వెల్లడించారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో మూడు విమాన వాహక నౌకలు మోహరించి ఉన్నాయని చెప్పారు. అవి పూర్తిస్థాయిలో యుద్ధానికి సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలు, వంతెనలు సహా కీలక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపారు. తమ వద్ద 38 వంతెనల వివరాలు ఉన్నాయని, గంటలో వాటిని ధ్వంసం చేయగలమని హెచ్చరించారు. అయితే వాటిని నాశనం చేయడం తనకు ఇష్టం లేదన్నారు. తిరిగి నిర్మించుకోవడానికి పదేళ్లు పట్టవచ్చని అభిప్రాయపడ్డారు. ఇటీవల అమెరికా మధ్యంతర ఎన్నికల్లో ట్రంప్ రిపబ్లికన్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలిన నేపథ్యంలో పశ్చిమాసియాలో దౌత్య ప్రయత్నాలు ఊపందుకున్నాయి. ఉద్రిక్తతలు తగ్గించేందుకు ఖతార్ రాజు షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీతో ట్రంప్ చర్చించినట్లు ఖతార్ వెల్లడించింది. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ.. సౌదీ అరేబియా, యూఏఈ, ఒమన్, పాకిస్థాన్ సహా పలు దేశాల ప్రతినిధులతోనూ చర్చలు జరిపారు. అయితే అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మాత్రం చర్చల్లో తక్షణ పురోగతి కనిపించడం లేదన్నారు. ఇరాన్ డిమాండ్లు ఆమోదయోగ్యం కానివిగా అభివర్ణించారు. అమెరికా దాడులతో ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు ధ్వంసమయ్యాయని ట్రంప్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ దేశం వద్ద కేవలం 10 శాతం క్షిపణి సామర్థ్యం, 15 శాతం డ్రోన్ల సామర్థ్యం మాత్రమే మిగిలాయని అన్నారు. ఆయుధ తయారీ కేంద్రాలు కూడా చాలావరకు దెబ్బతిన్నాయని చెప్పారు. ఇరాన్ ఒప్పందానికి ఆసక్తిగా ఉందని, అందువల్ల మరోసారి యుద్ధం వచ్చే అవకాశం తక్కువేనని ట్రంప్ అభిప్రాయపడ్డారు.

హైదరాబాద్‌పై కాలుష్య పంజా ఢిల్లీతో పోటీపడుతున్న భాగ్యనగరం!



మొదటిపేజీ తరువాయి – ప్రమాదకర స్థాయికి పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. నగరం మొత్తం మీద ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ూాు×) 410గా నమోదవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఈ స్థాయి కాలుష్యం ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తాజా గణాంకాల ప్రకారం.. గాలిలోని అతి సూక్ష్మ ధూళి కణాలైన పీఎం 2.5 స్థాయిలు సురక్షిత పరిమితి అయిన 60 మైక్రోగ్రాములకు బదులుగా 278 మైక్రోగ్రాములుగా నమోదయ్యాయి. అదేవిధంగా పీఎం 10 పరిమితి 100 మైక్రోగ్రాములు కాగా, ప్రస్తుతం 326 మైక్రోగ్రాములుగా ఉంది. ఇది సాధారణం కంటే దాదాపు మూడు నుంచి నాలుగు రెట్లు అధికం. ఈ స్థాయిలో కాలుష్యం కొనసాగితే ప్రజల ఆరోగ్యంపై, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులపై తీవ్ర ప్రభావం పడుతుందని పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో కాలుష్య తీవ్రత ఉన్నప్పటికీ, ముఖ్యంగా పశ్చిమ హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్ పరిధిలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. డిఫెన్స్ కాలనీలో ూాు× ఏకంగా 685గా రికార్డయింది. శేరిలింగంపల్లిలో 666, మణికొండలో 602, యాంబియన్స్ ఫోర్ట్‌లో 596, ఎన్‌బీటీ నగర్‌లో 582గా కాలుష్య సూచీ నమోదైంది. ఈ ప్రాంతాలు కాలుష్య హాట్‌స్పాట్‌లుగా మారుతుండటం స్థానికులను భయాందోళనలకు గురిచేస్తోంది. హైదరాబాద్‌లో గాలి నాణ్యత ఇంతలా క్షీణించడానికి ప్రధాన కారణాలు పెరిగిన వాహనాల రద్దీ, అదుపులేని నిర్మాణ కార్యకలాపాలు, రోడ్లపై పేరుకుపోయిన దుమ్ముధూళి, పారిశ్రామిక ఉద్గారాలేనని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో నిరంతరాయంగా సాగే నిర్మాణాలు, వాహనాల రాకపోకలు కాలుష్య తీవ్రతను మరింత పెంచుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టాలని పౌరులు, పర్యావరణవేత్తలు కోరుతున్నారు. రోడ్లను నీటితో శుభ్రపరచడం, నిర్మాణ ప్రాంతాల్లో దుమ్ము లేవకుండా చర్యలు తీసుకోవడం, వాహన కాలుష్య తనిఖీలను కఠినతరం చేయడం వంటివి వెంటనే ప్రారంభించాలని సూచిస్తున్నారు. లేకపోతే హైదరాబాద్ కూడా ఢిల్లీ లాగా గ్యాస్ ఛాంబర్‌గా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మేం ప్రజలను నమ్ముకున్నాం.. వాళ్లు నేరాలను నమ్ముకున్నారు



మొదటిపేజీ తరువాయి – ఇస్తున్న తమ ప్రభుత్వానికే ప్రజలు మద్దతుగా నిలిచారని, రాజకీయ పార్టీకి ఇంతకంటే పెద్ద రివార్డు ఏముంటుందని ఆయన పేర్కొన్నారు. మీడియా సమావేశంలో మాట్లాడిన చంద్రబాబు, స్థానిక ఎన్నికల ఫలితాలపై హర్షం వ్యక్తం చేశారు. ప్రజా తీర్పు తమపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "మార్కాపురంలో 21కి 21, అనకాపల్లిలో 24కి 24 జెడ్పీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించారు. విశాఖ మేయర్ స్థానాన్ని 2.50 లక్షల ఓట్ల భారీ మెజారిటీతో కట్టబెట్టారు. ప్రజల కోసం కష్టపడి పనిచేస్తే వారు అండగా ఉంటారని ఈ ఫలితాలు నిరూపించాయి" అని అన్నారు. తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల వల్లే ఈ విజయం సాధ్యమైందని చంద్రబాబు వివరించారు. "సీమ కరవుకు చెక్ పెట్టేలా సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేశాం. వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి, మళ్లీ తొలిదశను ప్రారంభించి రైతుల కష్టాలు తీర్చింది మేమే. పోలవరం ఎడమ కాల్వ ద్వారా గోదావరి జలాలను అనకాపల్లికి తీసుకెళ్లాం. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంతో ఉత్తరాంధ్ర ఆకాంక్షలకు రెక్కలు తొడిగాం. ప్రజల కోరిక మేరకు మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేశాం" అని ఆయన గుర్తుచేశారు. ప్రతిపక్ష వైసీపీపై చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "మేం ప్రజల్ని, వారి నమ్మకాన్ని విశ్వసిస్తే, గొడ్డలి పార్టీ నేరాలను, ఘోరాలనే నమ్ముకుంది. ఎన్నికల్లో హింసను ప్రేరేపించింది. తీవ్రవాదుల తరహాలో హిట్ అండ్ రన్ రాజకీయాలు చేసింది. కానీ, హింసా రాజకీయాలను ప్రజలు ఎన్నడూ ఆమోదించరు. ఇదేమీ రాతియుగం కాదు.. రౌడీయిజం, డ్రామాలతో ప్రజా తీర్పును మార్చలేరని గొడ్డలి పార్టీ గుర్తించుకోవాలి" అని హెచ్చరించారు. స్థానిక ఎన్నికలను అడ్డుకునేందుకు వైసీపీ అన్ని విధాలా ప్రయత్నించిందని చంద్రబాబు ఆరోపించారు. "బీసీ రిజర్వేషన్లు, డీలిమిటేషన్ వంటి అంశాలపై పిటిషన్లు వేసి ఎన్నికల ప్రక్రియను అడ్డుకోవాలని చూశారు. కానీ, సుప్రీంకోర్టు వారి ప్రయత్నాలకు చెక్ పెట్టింది. 'వైసీపీ ట్రాప్‌లో పడబోం' అని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించే దుస్థితికి ఆ పార్టీ దిగజారింది" అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రెండు తుపాన్లు వస్తే ప్రజలను ఆదుకోవడంలో తమ ప్రభుత్వం నిమగ్నమైందని, కానీ ప్రతిపక్షం కనీసం స్పందించలేదని, వారికి ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదని చంద్రబాబు విమర్శించారు. తాము ఎన్నికల కన్నా ప్రజా సమస్యలకే అధిక ప్రాధాన్యం ఇచ్చామని, దీనిని ప్రజలు అర్థం చేసుకుని తమకు మద్దతుగా నిలిచారని ఆయన పేర్కొన్నారు.

ఎల్‌నినో కరువు.. రైతులకు ప్రజాబలం!

మొదటిపేజీ తరువాయి – యాసంగి సాగును ఆందోళనలోకి నెట్టాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు కీలక పిలుపునిచ్చారు. సంక్రాంతి తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 'ప్రజాబలం' కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రతి గ్రామాన్ని సందర్శిస్తానని, రైతులు, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటానని ప్రకటించారు. నవంబర్ 7న వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని హకీంపేటలో నిర్వహించిన రైతు మేళా, పారిశ్రామిక ఎక్స్‌పోలో పాల్గొన్న సీఎం ఈ ప్రకటన చేశారు. ఎల్‌నినో కారణంగా రాబోయే ఎనిమిది నెలలు గడ్డుకాలం ఉండవచ్చని, వర్షాలు తగ్గి ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. రైతులు పరిస్థితులను అంచనా వేసుకుని పంటలు సాగు చేయాలని సూచించారు.

ప్రజాబలం.. గ్రామాలకు సీఎం!

సంక్రాంతి తర్వాత ప్రారంభించనున్న ప్రజాబలం కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకుంటానని సీఎం వెల్లడించారు. గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలు, వ్యవసాయ ఇబ్బందులు, సంక్షేమ పథకాల అమలు, స్థానిక సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అయితే ఈ కార్యక్రమానికి సంబంధించిన గ్రామాల పర్యటన షెడ్యూల్, శాఖల వారీగా బాధ్యతలు, సమస్యల పరిష్కారానికి అనుసరించే విధివిధానాలు ఇంకా వెల్లడికావాల్సి ఉంది. ప్రజాబలం కార్యక్రమం కేవలం పర్యటనలకే పరిమితం కాకుండా ప్రజలు చెప్పిన సమస్యలకు పరిష్కారం చూపే వేదికగా మారాల్సిన అవసరం ఉంది.

వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు!

యాసంగి సీజన్‌లో ఎక్కువ నీరు అవసరమయ్యే వరి, చెరకు వంటి పంటల సాగుపై రైతులు తొందరపడవద్దని సీఎం సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను దృష్టిలో పెట్టుకుని తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

అయితే రైతులు ఒక్కసారిగా పంట మార్పిడి చేయడం అంత సులభం కాదు. విత్తనాల లభ్యత, పెట్టుబడి, పంట కొనుగోలు, మార్కెట్ ధరలు వంటి అంశాలపై స్పష్టత అవసరం. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం విత్తనాలు, సాంకేతిక సహకారం, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తేనే పంట మార్పిడి ఆచరణలో సాధ్యమవుతుంది.

కాళేశ్వరం.. గోదావరి జలాలపై ప్రత్యేక చర్చ!

సాగునీటి ప్రాజెక్టుల అంశాన్ని కూడా సీఎం ప్రస్తావించారు. కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజీ పరిస్థితి, గోదావరి జలాల వినియోగం, ఎల్‌నినో ప్రభావంపై డిసెంబర్‌లో అసెంబ్లీలో రెండు రోజుల ప్రత్యేక చర్చ నిర్వహించాలని స్పీకర్‌ను కోరినట్లు వెల్లడించారు.

ఈ చర్చలో గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన ప్రాజెక్టులు, ప్రస్తుత నీటి లభ్యత, భవిష్యత్తులో సాగునీటి అవసరాలు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపక్ష నేతలు కూడా చర్చలో పాల్గొనాలని సీఎం కోరారు.

రైతుకు కావాల్సింది ప్రకటనలు కాదు.. భరోసా!

రాష్ట్రంలో కరువు పరిస్థితులు తీవ్రమవుతున్న వేళ రైతులకు ప్రభుత్వం నుంచి తక్షణ సహాయం అందాల్సిన అవసరం ఉంది. పంటలు సాగు చేయాలా? వద్దా? ఏ పంట వేస్తే నష్టాలు తగ్గుతాయి? నీరు ఎక్కడి నుంచి వస్తుంది? పెట్టుబడి ఎలా సమకూర్చుకోవాలి? అనే ప్రశ్నలు రైతులను వెంటాడుతున్నాయి.

ప్రభుత్వం తక్షణమే మండలాల వారీగా నీటి లభ్యతను అంచనా వేసి యాసంగి సాగు ప్రణాళిక రూపొందించాలి. ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలి. కరువు ప్రభావిత ప్రాంతాల్లో రైతులకు పెట్టుబడి సాయం, పంట నష్టపరిహారం, రుణాల విషయంలో ఉపశమనం కల్పించే చర్యలు చేపట్టాలి.

ప్రజాబలం.. ఫలితాలు చూపిస్తుందా?

ప్రజల వద్దకు వెళ్లడం, వారి సమస్యలను నేరుగా వినడం మంచి పాలనా విధానం. కానీ రైతులకు అసలైన ప్రజాబలం అందాలంటే వారి సమస్యలకు గ్రామస్థాయిలోనే పరిష్కారాలు చూపాలి. సంక్రాంతి తర్వాత ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం ద్వారా రైతుల కష్టాలు ప్రభుత్వానికి చేరుతాయా? లేక రైతులు మరోసారి హామీల కోసం ఎదురుచూడాల్సి వస్తుందా? అన్నది కీలకంగా మారింది. ఎల్‌నినో ప్రకృతి సవాలు కావచ్చు.. కానీ రైతును ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత. ఆకాశం నుంచి వర్షం పడకపోయినా.. పాలన నుంచి భరోసా అందాలి. రైతు పొలంలో పంట పండితేనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు నిజమైన బలం చేకూరుతుంది. ప్రజాబలం కార్యక్రమానికి మూడు స్పష్టమైన లక్ష్యాలు ఉండాలి --- రైతుకు సాగు భరోసా, గ్రామానికి తాగునీటి భరోసా, పంటకు గిట్టుబాటు ధర.

ప్రధాని మోదీతో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కీలక ఫోన్ సంభాషణ

మొదటిపేజీ తరువాయి – రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధ సంక్షోభాన్ని కేవలం చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే పరిష్కరించుకోవాలని భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ సోమవారం సాయంత్రం ప్రధాని మోదీతో టెలిఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణకు సంబంధించిన వివరాలను భారత ప్రధానమంత్రి కార్యాలయం అధికారికంగా విడుదల చేసింది. పీఎంఓ ప్రకటన ప్రకారం.. రష్యాతో నెలకొన్న ప్రస్తుత యుద్ధ పరిణామాలపై తన అభిప్రాయాలను అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రధాని మోదీతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, సమస్యల పరిష్కారంలో భారత్ ఎల్లప్పుడూ అనుసరించే 'మానవతా దృక్పథాన్ని' (ఎబఘిఱ-ఎవత్‌తీఱఎ ఖజూజూతీశీఎష్ట్ర) పునరుద్ఘాటించారు. వివాదాలను కేవలం చర్చలు, దౌత్యం ద్వారానే పరిష్కరించుకోవాలనేది భారత్ యొక్క స్థిరమైన విధానమని స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో శాంతిని పునరుద్ధరించేందుకు ఉద్దేశించిన అన్ని రకాల ప్రయత్నాలకు తమ వంతు సహకారం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని తెలిపారు. అలాగే, ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల దృష్ట్యా వివిధ రంగాలలో భారత్-ఉక్రెయిన్ ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడంపై కూడా నేతలిద్దరూ చర్చించారు. మరోవైపు, ఈ ఫోన్ సంభాషణపై ఉక్రెయిన్ అధ్యక్ష కార్యాలయం కూడా ఒక ప్రకటన విడుదల చేసింది. యుద్ధాన్ని ముగింపు దశకు తీసుకువచ్చేందుకు అవసరమైన దౌత్య ప్రక్రియలు, తదుపరి చర్యలపై ప్రధాని మోదీతో చర్చించినట్లు పేర్కొంది. రాబోయే అబుదాబీ సమావేశ ఎజెండా కోసం ఉక్రెయిన్ సిద్ధమవుతోందని జెలెన్‌స్కీ తెలిపారు. ఉక్రెయిన్ ఎల్లప్పుడూ నిర్మాణాత్మక వైఖరితోనే ఉందని, రష్యా నుంచి కూడా యుద్ధ ఉద్రిక్తతలను తగ్గించే విధంగా అలాంటి చొరవే అవసరమని ఆయన పేర్కొన్నారు. "ఇది యుద్ధాన్ని కొనసాగించాల్సిన సమయం కాదు.. ముగించాల్సిన సమయం అని రష్యా నాయకత్వంతో సహా అందరికీ ప్రధాని మోదీ గతంలో పలుమార్లు స్పష్టంగా చెప్పారు. ఈ నేపథ్యంలో యుద్ధానికి ముగింపు పలికేలా భారత్ తన వంతుగా ఎలాంటి చర్యలు తీసుకోగలదో గుర్తించడం, ఇతర దేశాల నాయకులతో సంప్రదింపులు జరపడం ఎంతో కీలకం" అని జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. నల్ల సముద్రంలో నిలిచిపోయిన ధాన్యపు ఎగుమతులు, ఆహార భద్రత అంశంపై కూడా ఇరువురు నేతలు చర్చించారు. ఆహార రవాణా కారిడార్ల పునరుద్ధరణలో మధ్యవర్తిత్వం వహించేందుకు భారత్ సిద్ధంగా ఉందని, ఈ విషయంలో భారత్ చేసే ప్రయత్నాల కోసం తాము ఎదురుచూస్తున్నామని ఉక్రెయిన్ తెలిపింది. సముద్ర మార్గాలను అడ్డుకోవడం వల్ల రష్యా ఆర్థిక వ్యవస్థతో పాటు వివిధ దేశాల్లోని కోట్లాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జెలెన్‌స్కీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల అట్లాంటాలో జరిగిన జీ20 విదేశాంగ మంత్రుల సదస్సు సందర్భంగా భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ మాట్లాడుతూ, ఈ సంక్షోభ పరిష్కారం కోసం భారత్ నిరంతరం ప్రయత్నిస్తోందని వెల్లడించారు. పౌర నౌకలు మరియు నావికులపై దాడులు జరగకుండా చూడటం, నల్ల సముద్రం ద్వారా ధాన్యపు ఎగుమతులను పునరుద్ధరించడం, అలాగే ఇంధన మౌలిక వసతులపై దాడులు జరగకుండా చూడటం అనే మూడు ప్రధాన అంశాలపై భారత్ రష్యా, ఉక్రెయిన్ మరియు యూరప్ దేశాలతో చర్చిస్తోందని తెలిపారు.

2028 డిసెంబర్ నాటికి.. కొడంగల్‌కు కృష్ణమ్మ నీళ్లు!



మొదటిపేజీ తరువాయి – తీర్చిదిద్దుతామని పునరుద్ఘాటించారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల ఇండస్ట్రియల్ పార్కులో నిర్వహించిన 'రైతన్నతో ఆత్మీయ సభ'లో ముఖ్యమంత్రి ప్రసంగించారు. అంతకుముందు నియోజకవర్గ పరిధిలో రూ.9,053 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 13 అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. పోలేపల్లి ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రైతులతో కలిసి పాదయాత్రగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. గత ఏడు దశాబ్దాలుగా పాలమూరు ప్రాంతం అభివృద్ధికి దూరంగా ఉండిపోయిందని సీఎం పేర్కొన్నారు. ఎంతోమంది నాయకులు అధికారంలోకి వచ్చినా కరువు, వలసలు, సాగునీటి సమస్యలు పూర్తిగా పరిష్కారం కాలేదని అన్నారు. భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, జూరాల, పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగలేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా పాలమూరు పరిస్థితుల్లో ఆశించిన మార్పు రాలేదని, మక్తల్--నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని గత పదేళ్లలో పక్కన పెట్టారని ఆరోపించారు. ఇప్పుడు అభివృద్ధికి అవకాశం వచ్చినప్పుడు ఈ ప్రాంతాన్ని ఎందుకు అభివృద్ధి చేయకూడదని ప్రశ్నించారు.

కృష్ణమ్మ నీళ్లతో పచ్చని కొడంగల్!

ఈ సభలో ముఖ్యమంత్రి చేసిన ప్రధాన ప్రకటన కృష్ణానది జలాలపై ఇచ్చిన హామీ. 2028 డిసెంబర్ నాటికి కృష్ణా జలాలతో కొడంగల్ ప్రాంత భూములను తడిపి పంటలు పండించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పోలేపల్లి ఎల్లమ్మ అమ్మవారి మీద ఆన వేసి ఈ మాట చెబుతున్నానని ప్రకటించారు. ఈ హామీ కొడంగల్ రైతుల్లో కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. అయితే ప్రాజెక్టు నిర్మాణం, నిధుల కేటాయింపు, నీటి కేటాయింపులు, కాలువల నిర్మాణం, ఆయకట్టు వంటి అంశాల్లో నిర్దిష్ట కార్యాచరణ అమలైతేనే ఈ లక్ష్యం సాకారమవుతుంది.

పరిశ్రమలతో యువతకు ఉపాధి!

కొడంగల్ ప్రాంతంలో పారిశ్రామిక వాడను అభివృద్ధి చేసి పెద్దఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని సీఎం తెలిపారు. రాజేంద్రనగర్ నుంచి చేవెళ్ల, షాబాద్, పరిగి, కొడంగల్ ప్రాంతాలకు రహదారుల అనుసంధానం పెంచడంతో పాటు పారిశ్రామిక పెట్టుబడులను తీసుకొస్తామని చెప్పారు. పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక యువతకు వేలాది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.

ఎల్‌నినో.. రైతులు అప్రమత్తంగా ఉండాలి!

వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో రైతులు జాగ్రత్తగా వ్యవహరించాలని సీఎం సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి నీటి ఎద్దడి పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. అందరూ కలిసికట్టుగా ఈ పరిస్థితులను ఎదుర్కోవాలని, యాసంగిలో నీటి లభ్యతను బట్టి ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

ఒక సీజన్‌లో వరి పండించకపోయినా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సన్నబియ్యం సరఫరాకు ప్రభుత్వం వద్ద తగినన్ని నిల్వలు ఉన్నాయని తెలిపారు.

సంక్రాంతి తర్వాత ప్రజాబలం!

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు సంక్రాంతి తర్వాత 'ప్రజాబలం' కార్యక్రమాన్ని ప్రారంభిస్తానని ముఖ్యమంత్రి ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పర్యటించి ప్రజలు, రైతుల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. కొడంగల్ నియోజకవర్గంలో రహదారులు, సాగునీరు, విద్య, వ్యవసాయం, రవాణా, పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి, పర్యాటక రంగాలకు సంబంధించిన 13 కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశారు. వీటిలో రూ.5,060 కోట్ల రేడియల్ రోడ్డు--2, రూ.2,100 కోట్ల మక్తల్--నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల పథకం రెండో దశ, రూ.123 కోట్ల వ్యవసాయ కళాశాల, 10 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు తదితర పనులు ఉన్నాయి.

రాజకీయ, ప్రజాప్రతినిధుల సందడి

ఈ సభకు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహా, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, మహమ్మద్ అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తదితర ప్రజాప్రతినిధులు, రైతులు హాజరయ్యారు.

బడంగ్పేట్ లో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





బడంగ్పేట్, నవంబర్ 8 (విజన్ పక్షం): రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం, జీహెచ్ఎంసీ పరిధిలోని బడంగ్పేట్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి, స్థానిక నాయకులతో కలిసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజా పాలన దిశగా నడిపిస్తూ, పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజలకు సేవ చేస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజల హృదయాల్లో నిలిచిందని కొనియాడారు. అనంతరం టీపీసీసీ పిలుపు మేరకు బడంగ్పేట్లోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడు టింగ్లికర్ రఘువీర్ ప్రసాద్ ఇంట్లో మిఠాయిలు పంచి, టపాకాయలు కాల్చి దీపావళి పండుగ వాతావరణంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, కార్పొరేషన్ వైస్ చైర్మన్ బంగారి బాబు, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, చల్లా బాల్ రెడ్డి, సిద్దాల శ్రీశైలం, నిరుడు శ్రీరాములు, ఎన్ఎస్ యుఐ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు, ఇతర నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

అల్మాస్గూడ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



బడంగ్పేట్, నవంబర్ 8 (విజన్ పక్షం): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గం, బడంగ్పేట్ సర్కిల్, నాదర్గుల్ డివిజన్ పరిధిలోని అల్మాస్గూడ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ఏఐసీసీ విచారు విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం చిన్నారులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి స్థానిక ప్రజలకు, భక్తులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భగవంతుడు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు ఆయనకు మరింత శక్తి లభించాలని ప్రార్థించినట్లు తెలిపారు. వేడుకల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాదర్గుల్ డివిజన్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధనరెడ్డి, నాయకులు సంతోష్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, వెంకటరెడ్డి, కుంచా నాగేందర్ గౌడ్, రామిడి నరసింహారెడ్డి, రాజు యాదవ్, శ్రీధర్ రెడ్డి, దిలీప్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రామిడి కృష్ణారెడ్డి, వెంకటేష్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, చంద్రా రెడ్డి, శ్యాం రావు, నరేంద్ర రావు, లింగం యాదవ్, అశోక్, రామిడి బుచ్చిరెడ్డి, జైపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, గోలి రంజిత్ రెడ్డి, ధన్సింగ్ నాయక్, చౌహన్ నాయక్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్ మండల ఎస్ఎస్యూ అధ్యక్షుడిగా అంతమొల్ల భాస్కర్

-విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

-స్వేరో ఉద్యమాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్తా: నూతన అధ్యక్షుడు

మొయినాబాద్, నవంబర్ 09 (విజన్ పక్షం): మొయినాబాద్ మండల ఎస్ఎస్యూ అధ్యక్షుడిగా అంతమొల్ల భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం మొయినాబాద్లో ఎస్ఎస్యూ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్ఎస్యూ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలిపాక నవీన్ కుమార్, కౌన్సిలర్ కర్రోళ్ల శ్రీధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలో ఎస్ఎస్యూ సంస్థను మరింత బలోపేతం చేయడం, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేయడం, స్వేరో ఉద్యమాన్ని ప్రతి గ్రామానికి, కళాశాలకు విస్తరించడం వంటి అంశాలపై నాయకులు చర్చించారు. విద్యార్థుల కోసం, స్వేరో ఉద్యమం కోసం దీర్ఘకాలంగా నిస్వార్థంగా పనిచేస్తున్న అంతమొల్ల భాస్కర్ను మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఎస్ఎస్యూ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలిపాక నవీన్ కుమార్ మాట్లాడుతూ.. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆశయాలను, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భాస్కర్ నాయకత్వంలో మొయినాబాద్ మండలంలో ఎస్ఎస్యూ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ కర్రోళ్ల శ్రీధర్ మాట్లాడుతూ.. విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, వారి విద్య, ఉపాధి అవకాశాలు, ఆత్మగౌరవం కోసం ఎస్ఎస్యూ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. నూతన అధ్యక్షుడు భాస్కర్కు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. నూతన అధ్యక్షుడు అంతమొల్ల భాస్కర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు మొగిలిపాక నవీన్ కుమార్, కౌన్సిలర్ కర్రోళ్ల శ్రీధర్తో పాటు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ప్రతి విద్యార్థికి అండగా ఉంటూ, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. స్వేరో ఉద్యమాన్ని ప్రతి గ్రామానికి విస్తరించి సంస్థ బలోపేతానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మొయినాబాద్ మండల ఎస్ఎస్యూ నాయకులు, విద్యార్థులు, స్వేరో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన అధ్యక్షుడు అంతమొల్ల భాస్కర్కు శుభాకాంక్షలు తెలిపారు.



నాదర్గుల్లో ఘనంగా యాదవ సదర్ సంబరాలు

యాదవుల ఆత్మగౌరవం, ఐక్యతను చాటిన సమ్మేళనం

నాదర్గుల్, నవంబర్ 09, (విజన్ పక్షం): మహేశ్వరం నియోజకవర్గంలోని నాదర్గుల్లో నాదర్గుల్ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన యాదవ సదర్ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. యాదవుల సంప్రదాయాలు, సంస్కృతి, ఆత్మగౌరవం, ఐక్యతను చాటిచెప్పేలా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నాదర్గుల్ యాదవ సంఘం సభ్యుల సమష్టి కృషి, నాయకుల సహకారం, యువత ఉత్సాహంతో సదర్ వేడుకలు విజయవంతంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీరాములు యాదవ్ హాజరయ్యారు. అలాగే మాజీ కార్పొరేటర్లు, పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, యాదవ సంఘం పెద్దలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చారు.

యాదవుల ఐక్యతే మన బలం – వల్లపు సుభాన్ యాదవ్



ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్ మాట్లాడుతూ.. యాదవ సదర్ అనేది కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, తరతరాలుగా వస్తున్న మన సంస్కృతి, సంప్రదాయం, ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. యాదవులంతా ఐక్యంగా ఉంటూ విద్య, ఉద్యోగ, రాజకీయ మరియు సామాజిక రంగాల్లో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. "యాదవుల ఐక్యతే మన బలం.. మన సంప్రదాయమే మన గౌరవం.. మన ఐకమత్యమే మన భవిష్యత్తు" అనే సందేశంతో ఈ సదర్ వేడుకలు అందరిలో సరికొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాదర్గుల్ యాదవ సంఘం సభ్యులు లడ్డు యాదవ్, దండు వెంకటేష్ యాదవ్, రవి యాదవ్, మురళి యాదవ్, కిట్టు యాదవ్, నవీన్ యాదవ్, శ్రీశైలం యాదవ్, వెంకటేష్ యాదవ్, శ్రీధర్ యాదవ్ తదితరులకు, సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

నాదర్గుల్లోని మాతృదేవోభవ అనాథ ఆశ్రమంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



బడంగ్పేట్, నవంబర్ 8(విజన్ పక్షం) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన పురస్కరించుకుని ఆదివారం జీహెచ్ఎంసి బడంగ్పేట్ సర్కిల్ పరిధి నాదర్ గుల్ లోని మాతృదేవోభవ అనాథ ఆశ్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి, ఆశ్రమంలోని 150 మందికి ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నరసింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిల ఆదేశాల మేరకు, బడంగ్ పేట్ సర్కిల్ పరిధిలోని నాదర్ గుల్, బడంగ్ పేట్ డివిజన్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, బంగారు అశోక్ ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాదర్ గుల్ డివిజన్ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. పవిత్రమైన దీపావళి పండుగ రోజే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం రావడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఆశ్రమంలోని అనాథలకు, అభాగ్యులకు అన్నదానం చేయడం వల్ల ఎనలేని ఆత్మతృప్తి లభించిందని, వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ సీఎం రేవంత్ రెడ్డికి ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెడుతూ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ పుట్టగల్ల జగన్, ఐవైసీ సోషల్ మీడియా ప్రతినిధి అంకంగారి వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు మర్రి శేషాంక్ రెడ్డి, యాతం సాయి మరియు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కుంట సిద్దిరాములు



కుత్బుల్లాపూర్,నవంబర్09(విజన్ పక్షం ప్రతినిధి): దీపావళి పండుగను కుతుబుల్లాపూర్ శాసన సభ్యులు కె.పి. వివేకానంద్ ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుంట సిద్దిరాములు మర్యాదపూర్వకంగా కలిసి మిఠాయిలు అందించి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపి, అందరికీ సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలు, ల్ఐశ్వర్యాలు కలగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అప్పల శేఖర్ గౌడ్,నాయకులు,కుంట బాలయ్య తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలెక్టర్, ఎమ్మెల్యే దీపావళి సంబరాలు

-కనకమామిడిలో నూతన గృహాల వద్ద కుటుంబాలతో ఆత్మీయంగా వేడుకలు

మొయినాబాద్ నవంబర్ 9(విజన్ పక్షం): ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కల నెరవేరిన పేద కుటుంబాలతో కలిసి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి వారితో కలిసి పండుగ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నూతన గృహాల్లో దీపావళి పండుగను జరుపుకుంటున్న లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలెక్టర్, ఎమ్మెల్యే ఆత్మీయంగా ముచ్చటించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకొని దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. సొంతింటిలో పండుగ జరుపుకోవడం ఎంతో ఆనందకరమైన విషయమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద కుటుంబాలకు భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన పేదలకు ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఈ సందర్భంగా తెలిపారు. నూతన గృహాల్లో ఆనందంగా పండుగ జరుపుకుంటున్న లబ్ధిదారుల కుటుంబాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



నేల ఆరోగ్య పరిరక్షణతోనే సుస్థిర వ్యవసాయం

చందానగర్లో 'ఖేతీ బచావో అభియాన్'పై రైతులకు అవగాహన

మొయినాబాద్, నవంబర్ 9 (విజన్ పక్షం): రైతులు భూసార పరీక్షల ఆధారంగా పంటలు సాగు చేస్తూ, నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. మొయినాబాద్ మండలం, మొయినాబాద్ క్లస్టర్ పరిధిలోని చందానగర్ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం 'ఖేతీ బచావో అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు నేల ఆరోగ్య పరిరక్షణ, భూసార పరీక్షలు, సుస్థిర వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జ=xణూా మెట్ట పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు కె. శ్రీనివాస్, డాక్టర్ ఏ. గోపాలకృష్ణ రెడ్డి పాల్గొని వ్యవసాయంలో పాటించాల్సిన మెళకువలను వివరించారు. నేల స్వభావం, భూసార పరీక్షల ఫలితాలను బట్టి ఎరువులను సమతుల్యంగా వినియోగించాలని సూచించారు. పంటల మార్పిడి ద్వారా నేల సారాన్ని కాపాడుకోవచ్చని, తక్కువ పెట్టుబడితో మెరుగైన దిగుబడులు సాధించేందుకు శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటలు, స్వల్పకాలిక పంటలు, పప్పుధాన్యాల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని వివరించారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని అవసరమైన మేరకే పరిమితం చేస్తూ సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలని తెలిపారు. నేల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం వల్ల సాగు ఖర్చులు తగ్గడమే కాకుండా నాణ్యమైన దిగుబడులు పొందే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటిస్తూ ఆధునిక, సుస్థిర వ్యవసాయ విధానాలను అవలంబించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. అనురాధ, వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ సర్పంచ్ మురళి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

మెగా రైతు మేళాకు మొయినాబాద్ నుంచి 265 మంది తరలింపు

ఐదు బస్సుల్లో రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళల ప్రయాణం

మొయినాబాద్ నవంబర్ 09(విజన్ పక్షం): కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలం హకీంపేటలో నిర్వహిస్తున్న మెగా రైతు మేళాకు మొయినాబాద్ మండలం నుంచి 265 మంది తరలివెళ్లారు. ఐదు ప్రత్యేక బస్సుల ద్వారా రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులు సోమవారం కార్యక్రమానికి బయలుదేరారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సూతన సాంకేతిక పరిజ్ఞానం, వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులపై అవగాహన కల్పించేందుకు ఈ మెగా రైతు మేళా నిర్వహిస్తున్నారు. ఇందులో పాల్గొని వ్యవసాయ అభివృద్ధికి సంబంధించిన అంశాలను తెలుసుకునేందుకు మొయినాబాద్ మండల రైతులు, మహిళా సంఘాల సభ్యులు ఉత్సాహంగా తరలివెళ్లారు. మొత్తం 265 మంది ఐదు బస్సుల్లో బయలుదేరడంతో కార్యక్రమంలో పాల్గొనేందుకు మండల స్థాయిలో మంచి స్పందన కనిపించింది.



కోర్టు ధిక్కరణ కేసులో రంగారెడ్డి కలెక్టర్కు 6 నెలల జైలు శిక్ష!

హైకోర్టు ఆదేశాలు అమలు చేయకపోవడంపై తీవ్ర ఆగ్రహం.. రూ.2,000 జరిమానా కూడా విధింపు

అప్పీల్కు అవకాశం కల్పిస్తూ శిక్ష అమలుపై నాలుగు వారాల స్టే



విజన్ పక్షం । నవంబర్ 9 హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించింది. కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను అమలు చేయకపోవడాన్ని తీవ్రంగా పరిగణించిన న్యాయస్థానం కోర్టు ధిక్కరణ కింద ఈ శిక్ష విధించింది. దీంతో పాటు రూ.2,000 జరిమానా కూడా విధించింది. వివరాల్లోకి వెళితే.. 2025 ఆగస్టు నెలలో తమ భూములను నిషేధిత ఆస్తుల జాబితా నుంచి తొలగించాలని కోరుతూ పలువురు బాధితులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన హైకోర్టు, సంబంధిత భూముల అంశంపై 60 రోజుల్లోగా నిర్ణయం తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ను ఆదేశించింది. అయితే, హైకోర్టు నిర్దేశించిన గడువు ముగిసినా ఆదేశాలను అమలు చేయకపోవడంతో బాధితులు మరోసారి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ వ్యవహారాన్ని కోర్టు ధిక్కరణగా పరిగణించిన న్యాయస్థానం కలెక్టర్ నారాయణ రెడ్డికి ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. అయితే, తీర్పుపై అప్పీల్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ శిక్ష అమలును నాలుగు వారాల పాటు నిలిపివేస్తున్నట్లు జస్టిస్ కె. లక్ష్మణ్ నేతృత్వంలోని ధర్మాసనం వెల్లడించింది. కోర్టు ఆదేశాల అమలులో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి ఉన్నతాధికారులైనా చట్టానికి అతీతులు కాదనే అంశాన్ని ఈ తీర్పు మరోసారి స్పష్టం చేస్తోంది. ప్రజలకు న్యాయం అందించడంలో అధికారుల బాధ్యత ఎంత కీలకమో ఈ పరిణామం చాటిచెబుతోంది.

ఇంటి నుండే ఆన్‌లైన్‌లో ఆయుష్మాన్ కార్డును ఎలా అప్‌డేట్ చేయాలి? వెరీ సింపుల్..!



కేవైసీ దరఖాస్తు సమర్పించిన కొన్ని గంటలు లేదా రోజుల్లోనే ఆమోదం పొందుతుంది. కేవైసీ ఆమోదం పొందిన తర్వాత లబ్ధిదారుడు అదే యాప్‌ను సందర్శించడం ద్వారా తన అప్‌డేట్ చేసిన కొత్త ఆయుష్మాన్ కార్డును పీడీఎఫ్ ఫార్మాట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న పౌరులు ఇకపై ఇంటి నుంచే అధికారిక యాప్ ద్వారా తమ కేవైసీని అప్‌డేట్ చేసుకోగలరు. ఆధార్ ఓటీపీ లేదా ఫేస్ అథెంటికేషన్ సహాయంతో ఈ ప్రక్రియ చాలా సులభమైంది. సకాలంలో వెరిఫికేషన్ పూర్తి చేయడం ద్వారా, మీరు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో ఉచిత, నగదు రహిత చికిత్స సౌకర్యాలను నిరంతరాయంగా పొందవచ్చు. కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ పథకం కింద ప్రతి సంవత్సరం పేద, నిరుపేద కుటుంబాలకు రూ. 5 లక్షల వరకు ఉచిత, నగదు రహిత చికిత్స సౌకర్యాలు లభిస్తాయి. అయితే జాతీయ ఆరోగ్య సంస్థ (నేషనల్ హెల్త్ అథారిటీ) ఇప్పుడు కార్డుదారులందరూ ఇ-కేవైసీ చేసుకోవడాన్ని తప్పనిసరి చేసింది. తమ ఆయుష్మాన్ కార్డులో తప్పుడు పేరు, పుట్టిన తేదీ, అస్పష్టమైన ఫోటో లేదా పాత ఆధార్ వివరాలు ఉన్న పౌరులు దానిని వెంటనే అప్‌డేట్ చేసుకోవాలి. అలా చేయడంలో విఫలమైతే, ఆసుపత్రిలో అత్యవసర పరిస్థితుల్లో ఉచిత చికిత్స పొందేటప్పుడు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.

కార్డును ఎందుకు అప్‌డేట్ చేయాలి?

తరచుగా పాత ఆయుష్మాన్ కార్డులలోని సమాచారం ఆధార్ కార్డుతో సరిపోలదు. దీని కారణంగా ఆసుపత్రిలో చేరినప్పుడు సిస్టమ్‌లో ధృవీకరణ విఫలమవుతుంది. ఈ సాంకేతిక సమస్యను అధిగమించి, పథకంలో పారదర్శకతను పెంచడానికి ప్రభుత్వం అధికారిక 'ఆయుష్మాన్ యాప్' ద్వారా ఇంటి నుంచే ఇ-కేవైసి చేసుకునే సౌకర్యాన్ని కల్పించింది .

దశలవారీ ఆన్‌లైన్ ప్రక్రియ:

యాప్ ద్వారా: ముందుగా, మీ ఆండ్రాయిడ్ మొబైల్‌లోని గూగుల్ ప్లే స్టోర్ నుండి అధికారిక కేంద్ర ప్రభుత్వ 'ఆయుష్మాన్ యాప్'ను డౌన్‌లోడ్ చేసుకోండి. యాప్‌ను తెరిచిన తర్వాత, 'లాగిన్' పై క్లిక్ చేయండి. అక్కడ, 'లబ్ధిదారుడు' అనే ఎంపికను ఎంచుకుని, మీ ప్రస్తుత మొబైల్ నంబర్‌ను నమోదు చేసి, మొబైల్‌కు వచ్చిన ఞూని నమోదు చేయడం ద్వారా లాగిన్ అవ్వండి. లాగిన్ అయిన తర్వాత మీ రాష్ట్రం, పథకం పేరు (ౡవీజీూ), జిల్లాను ఎంచుకుని, ఫ్యామిలీ ఐడి (రేషన్ కార్డ్) లేదా ఆధార్ నంబర్‌ను నమోదు చేసి సెర్చ్ చేయండి. మీ కుటుంబ సభ్యులందరి పేర్లు స్క్రీన్‌పై కనిపిస్తాయి. మీరు కార్డును అప్‌డేట్ చేయాలనుకుంటున్న సభ్యుని పేరు పక్కన ఉన్న 'గుర్తించు' లేదా 'ఇ-కెవైసి' ఎంపికపై క్లిక్ చేయండి. ప్రామాణీకరణ కోసం 'ఆధార్ ఞూ' లేదా 'ఫేస్ ఆథ్' (ఫేస్ స్కాన్)ను ఎంచుకోండి. మీ ఆధార్‌కు లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌కు వచ్చిన ఞూని నమోదు చేయండి. ఆధార్ ధృవీకరణ తర్వాత మీ పాత, కొత్త వివరాలు స్క్రీన్‌పై కనిపిస్తాయి. ఇక్కడ మీరు మీ కొత్త మొబైల్ నంబర్, చిరునామా, రేషన్ కార్డు వివరాలను సరిగ్గా నింపాలి. అలాగే, మీరు మొబైల్ కెమెరాను ఉపయోగించి లబ్ధిదారుని యొక్క స్పష్టమైన లైవ్ ఫోటోను తీసి అప్‌లోడ్ చేయాలి. అన్ని వివరాలను సరిగ్గా నింపిన తర్వాత, 'సమర్పించు' బటన్‌పై క్లిక్ చేయండి. మీ అభ్యర్థన ఆమోదం కోసం ప్రభుత్వ విభాగానికి పంపుతుంది.

కార్డును ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి?

కేవైసీ దరఖాస్తు సమర్పించిన కొన్ని గంటలు లేదా రోజుల్లోనే ఆమోదం పొందుతుంది. కేవైసీ ఆమోదం పొందిన తర్వాత లబ్ధిదారుడు అదే యాప్‌ను సందర్శించడం ద్వారా తన అప్‌డేట్ చేసిన కొత్త ఆయుష్మాన్ కార్డును పీడీఎఫ్ ఫార్మాట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ కొత్త కార్డు దేశవ్యాప్తంగా ఏదైనా గుర్తింపు పొందిన ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆసుపత్రిలో ఉచిత, నగదు రహిత చికిత్స కోసం పూర్తిగా చెల్లుబాటు అవుతుంది. ఎలాంటి మోసాలకు గురికాకుండా అధికారిక యాప్ ద్వారా లేదా సమీపంలోని సేవా కేంద్రంను సందర్శించడం ద్వారా మాత్రమే దీనిని అప్‌డేట్ చేసుకోవాలని ఆరోగ్య శాఖ పౌరులకు విజ్ఞప్తి చేసింది.

ఇంట్లో అన్ని లైట్లు, ఫ్యాన్లు ఆఫ్ చేసినా కరెంట్ మీటర్ తిరుగుతోందా? కారణాలు ఇవే!

జుశ్రీవక్షీతీఱఎ్‌ఎ వీవవ: భారతదేశంలో సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (జజుూ) రూపొందించిన మీటర్ల ఏర్పాటు, నిర్వహణ నిబంధనలు ఉన్నాయి. వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారానికి కూడా అధికారిక వ్యవస్థ అందుబాటులో ఉంది. ఫిర్యాదు చేసిన తర్వాత దాని నంబర్‌ను భద్రపరుచుకోవాలి. సమస్య పరిష్కారం కాకపోతే సంబంధిత. ఇంట్లో ఫ్యాన్లు, లైట్లు, ఏసీ, టీవీ, ఫ్రిజ్‌తో పాటు ఇతర విద్యుత్ ఉపకరణాలన్నింటినీ ఆఫ్ చేసినా కొన్నిసార్లు కరెంట్ మీటర్ నడుస్తున్నట్లు కనిపిస్తుంటుంది. దీంతో మీటర్ పాడైందా? మనకు తెలియకుండా మరెవరైనా విద్యుత్ వినియోగిస్తున్నారా? అనే సందేహాలు కలుగుతాయి. అయితే, విద్యుత్ మీటర్ కదులుతున్నంత మాత్రాన అది పాడైందని భావించకూడదు. ఇంట్లోని కొన్ని పరికరాలు ఆఫ్ చేసిన తర్వాత కూడా విద్యుత్‌ను వినియోగిస్తూ ఉండవచ్చు. మరి, దీనికి అసలు కారణాలేమిటి? మీటర్ సరిగ్గా పనిచేస్తుందో లేదో ఎలా తెలుసుకోవాలి?

స్విచ్ ఆఫ్ చేసినా విద్యుత్ ఎందుకు ఖర్చవుతుంది?

మన ఇళ్లలో ఉపయోగించే టీవీలు, సెట్‌టాప్ బాక్సులు, వై-ఫై రౌటర్లు, మైక్రోవేవ్‌లు, కంప్యూటర్లు, స్మార్ట్ పరికరాలు వంటి వాటిలో కొన్ని రిమోట్‌తో ఆఫ్ చేసినా లేదా స్టాండ్‌బై మోడ్‌లో ఉన్నా విద్యుత్‌ను వినియోగిస్తాయి. ఈ తరహా విద్యుత్ వినియోగాన్ని సాధారణంగా స్టాండ్‌బై పవర్ అంటారు. ఉదాహరణకు, టీవీని రిమోట్‌తో ఆఫ్ చేసినప్పుడు దాని డిస్‌ప్లే ఆగిపోవచ్చు. కానీ రిమోట్ ద్వారా మళ్లీ ఆన్ చేయడానికి అవసరమైన కొన్ని సర్క్యూట్లు పనిచేస్తూనే ఉండవచ్చు. అలాగే కొన్ని సెట్‌టాప్ బాక్సులు, స్మార్ట్ పరికరాలు కూడా తక్కువ మొత్తంలో విద్యుత్‌ను వినియోగిస్తాయి. ఇక ఇంట్లో ఇన్వర్టర్ ఉంటే, అది బ్యాటరీ ఛార్జింగ్‌తో పాటు తన అంతర్గత వ్యవస్థ నిర్వహణ కోసం విద్యుత్‌ను ఉపయోగించవచ్చు. అందువల్ల ఫ్యాన్లు, లైట్లు, ఏసీ ఆఫ్ చేసినంత మాత్రాన ఇంట్లో విద్యుత్ వినియోగం పూర్తిగా సున్నాకు చేరుతుందని చెప్పలేం. అయితే ప్రతి పరికరం స్టాండ్‌బై మోడ్‌లో విద్యుత్‌ను వినియోగిస్తుందని కూడా భావించకూడదు. అది పరికరం రకం, మోడల్, పవర్ సెట్టింగులపై ఆధారపడి ఉంటుంది.

అన్ని ప్లగ్‌లు తీసేసినా మీటర్ తిరుగుతుంటే?

ఇంట్లోని విద్యుత్ డివైజ్‌లను ఆఫ్ చేయడంతో పాటు వాటి ప్లగ్‌లను కూడా తీసేసిన తర్వాత మీటర్‌లో విద్యుత్ వినియోగం కొనసాగుతున్నట్లు కనిపిస్తే, సమస్యను మరింత జాగ్రత్తగా పరిశీలించాలి.

దీనికి కొన్ని కారణాలు ఉండవచ్చు:

శాశ్వతంగా కనెక్ట్ చేసిన పరికరాలు: ఇన్వర్టర్, డోర్‌బెల్, కొన్ని ఆటోమేటిక్ పరికరాలు వంటి వాటికి ప్రత్యేక ప్లగ్ కనిపించకపోవచ్చు. వైరింగ్‌లో సమస్య: ఇంటి విద్యుత్ వైరింగ్‌లో లోపం లేదా అనుకోని విద్యుత్ కనెక్షన్ ఉండే అవకాశం ఉంది. తెలియని విద్యుత్ లోడ్: ఇంటి సర్క్యూట్‌కు అనుసంధానమైన ఏదైనా పరికరం విద్యుత్‌ను వినియోగిస్తూ ఉండవచ్చు. మీటర్‌లో సాంకేతిక సమస్య: మీటర్ రీడింగ్‌పై అనుమానం ఉంటే దాన్ని పరీక్షించాల్సి ఉంటుంది. అయితే, మీటర్ కదలికను చూసి ఈ కారణాల్లో ఏదో ఒకటే అని నిర్ధారించలేం. అనుమానం ఉంటే అర్హత కలిగిన ఎలక్ట్రీషియన్‌తో వైరింగ్‌ను తనిఖీ చేయించాలి. మీటర్ లేదా సర్వీస్ వైర్లను స్వయంగా తాకడం ప్రమాదకరం.

ఇంట్లోనే కరెంట్ మీటర్‌ను ఎలా చెక్ చేయాలి?

మీ ఇంట్లో విద్యుత్ వినియోగం ఎక్కడ జరుగుతోందో ప్రాథమికంగా తెలుసుకోవడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవచ్చు. అన్ని సాధారణ ఉపకరణాలను ఆఫ్ చేయండి: ఫ్యాన్లు, లైట్లు, టీవీ, ఏసీ వంటి పరికరాలను ఆఫ్ చేయండి. ప్లగ్‌లను తొలగించండి: అవసరం లేని ఛార్జర్లు, సెట్‌టాప్ బాక్సులు, ఇతర ప్లగ్-ఇన్ పరికరాలను విద్యుత్ సరఫరా నుంచి డిస్‌కనెక్ట్ చేయండి. శాశ్వత కనెక్షన్లను గుర్తుంచుకోండి: ఇన్వర్టర్ వంటి పరికరాలు ఇంకా విద్యుత్‌ను వినియోగిస్తుండవచ్చు. వాటిని పరిగణనలోకి తీసుకోకుండా మీటర్ రీడింగ్‌పై తుది నిర్ణయానికి రావద్దు. మీటర్ డిస్‌ప్లేను గమనించండి: డిజిటల్ మీటర్‌లో కనిపించే యూనిట్ల రీడింగ్‌ను కొంత సమయం తర్వాత మళ్లీ పరిశీలించండి. కొన్ని మీటర్లలో పల్స్ సూచిక లేదా వినియోగ సూచిక కూడా ఉంటుంది. అది కదులుతున్నంత మాత్రాన పెద్ద మొత్తంలో విద్యుత్ వినియోగం జరుగుతోందని అర్థం కాదు. వైరింగ్‌ను పరీక్షించాల్సి వస్తే మెయిన్ స్విచ్ లేదా సర్క్యూట్ బ్రేకర్లను ఎలా ఉపయోగించాలో నిపుణుల సూచనలు పాటించండి.

బంగారం కొనాలనుకుంటున్నారా..? హైదరాబాద్, విజయవాడలో తులం ఎంతుందంటే..



బంగారం ధరలు ఇటీవల తగ్గిన తర్వాత మళ్లీ స్వల్పంగా పెరిగాయి. అక్టోబర్ 18, ఆదివారం ఉదయం నమోదైన వివరాల ప్రకారం, 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,47,660గా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,35,350గా ఉంది. వెండి ధర నగరాన్ని బట్టి కిలోకు రూ.2.30 లక్షల నుంచి రూ.2.44 లక్షల వరకు కొనసాగుతోంది. పసిడి ధరల్లో ఊహించని మార్పులు చోటుచేసుకుంటున్నాయి.. ఇటీవల తగ్గతూ వచ్చిన బంగారం ధరలు.. మళ్లీ పెరుగుతున్న్నాయి.. వాస్తవానికి బులియన్ మార్కెట్‌లో ఒక్కోసారి ధర పెరిగితే.. మరికొన్నిసార్లు తగ్గుతూ వస్తుంటాయి. అమెరికా-ఇరాన్ యుద్ధం, రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు.. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులు మార్కెట్ ధరలపై ప్రభావం చూపుతాయి.. కాగా.. ఇటీవల కాస్త తగ్గి ఊరటనిచ్చిన బంగారం ధరలు.. శనివారం స్వల్పంగా పెరిగాయి.. ప్రస్తుతం స్థిరంగా కొనసాగుతున్నాయి. పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ఆధారంగా ఆదివారం (అక్టోబర్ 18) ఉదయం 6 గంటల వరకు దేశీయంగా బంగారం, వెండి ధరలు ఈ కింది విధంగా ఉన్నాయి.

24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,47,660 గా ఉంది.

22 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,35,350 గా ఉంది.

వెండి కిలో ధర రూ.2,30,000 లుగా కొనసాగుతోంది.

అయితే.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.

ప్రధాన నగరాల్లో ధరలు..

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,47,660, 22 క్యారెట్ల ధర రూ.1,35,350 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,44,900 ఉంది. విజయవాడలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,47,660.. 22 క్యారెట్ల ధర రూ.1,35,350 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,40,000 ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,47,810, 22 క్యారెట్ల ధర రూ.1,35,550 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,30,000 ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,47,660, 22 క్యారెట్ల ధర రూ.1,35,350 గా ఉంది. వెండి కిలో ధర రూ.230,000 లుగా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,47,660, 22 క్యారెట్ల ధర రూ.1,35,350 ఉంది. వెండి కిలో ధర రూ.2,40,000 ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రా ధర రూ.1,47,660, 22 క్యారెట్ల ధర రూ.1,35,350 ఉంది. వెండి కిలో ధర రూ.2,30,000 లుగా ఉంది. కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు.. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

సింగిల్ ఛార్జ్‌పై 440 కి.మీ. మైలేజ్.. అదిరిపోయే ఎలక్ట్రిక్ కారు విడుదల!

స్కోడా భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ కార్ల కంపెనీలలో ఒకటి. వారి కార్లు చాలా ప్రజాదరణ పొందాయి. ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ కార్లకు భారీ డిమాండ్ ఉంది. దీనిని అనుసరించి, ప్రముఖ కార్ల కంపెనీలు పూర్తిగా ఎలక్ట్రిక్ కార్ల తయారీ రంగంలోకి ప్రవేశించాయి.. స్కోడా భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ కార్ల కంపెనీలలో ఒకటి. వారి కార్లు చాలా ప్రజాదరణ పొందాయి. ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ కార్లకు భారీ డిమాండ్ ఉంది. దీనిని అనుసరించి, ప్రముఖ కార్ల కంపెనీలు పూర్తిగా ఎలక్ట్రిక్ కార్ల తయారీ రంగంలోకి ప్రవేశించాయి.

స్కోడా కొత్త ఎలక్ట్రిక్ కారు:

ఈ పరిస్థితుల్లో స్కోడా తన కొత్త ఎలక్ట్రిక్ కారు అయిన ఎపిక్ స్పోర్ట్‌లైన్‌ను యూరోపియన్ మార్కెట్‌లో విడుదల చేసింది. ఇది ఒక కాంపాక్ట్ ూఖఃం. దీని టాప్ వేరియంట్ అయిన 55 జుణజ, 208 హార్స్‌పవర్‌తో విడుదల చేసింది. ఈ కారును టూ-వీల్ డ్రైవ్ కారుగా విడుదల చేశారు.

బ్యాటరీ వేరియంట్:

దీని ప్రారంభ వేరియంట్‌ను 38.5 ఎెఔష్ట బ్యాటరీతో పరిచయం చేశారు. దీని టాప్ వేరియంట్‌ను 55 ఎెఔష్ట బ్యాటరీ వేరియంట్‌గా పరిచయం చేశారు. మొదటి వేరియంట్‌లో ఞఖీూ బ్యాటరీని అమర్చారు. రెండవ వేరియంట్‌లో బీవీజ బ్యాటరీని అమర్చారు. మొదటి వేరియంట్‌ను 133 హెచ్‌పి హార్స్‌పవర్‌తో పరిచయం చేశారు. రెండవ వేరియంట్‌ను 208 హెచ్‌పి హార్స్‌పవర్‌తో పరిచయం చేశారు. మొదటి వేరియంట్‌లో 267 ఎన్ఎమ్ టార్క్ ఉండగా, రెండవ వేరియంట్‌లో 290 ఎన్ఎమ్ టార్క్ ఉంది.



440 కి.మీ. మైలేజ్:

38.5 ఎెఔష్ట బ్యాటరీతో కూడిన వేరియంట్ ఒకే ఛార్జ్‌పై 310 కిలోమీటర్ల వరకు మైలేజీని అందిస్తుంది. టాప్ వేరియంట్ ఒకే ఛార్జ్‌పై 440 కిలోమీటర్ల వరకు మైలేజీని అందిస్తుంది. టాప్ వేరియంట్ 7.1 సెకన్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోగలదు. ణజ ఛార్జింగ్‌లో, మొదటి వేరియంట్ 23 నిమిషాల్లో, టాప్ వేరియంట్ 24 నిమిషాల్లో 80 శాతానికి ఛార్జ్ అవుతుంది.

సౌకర్యాలు:

ఈ రెండు వేరియంట్లను ఆటోమేటిక్ వేరియంట్లుగా పరిచయం చేశారు. ఈ రెండు వేరియంట్లు గరిష్టంగా గంటకు 160 కిలోమీటర్ల వేగాన్ని అందుకోగలవు. ఈ కారు 4,171 మిమీ పొడవు, 1,798 మిమీ వెడల్పు, 1,581 మిమీ ఎత్తు కలిగి ఉంది. ఈ కారును 5-సీటర్ కారుగా పరిచయం చేశారు. దీనికి 475-లీటర్ల ట్రంక్ ఉంది. ఈ కారుకు 19-అంగుళాల అల్లాయ్ వీల్స్ అమర్చారు. దీనికి ఎల్ఈడీ లైట్లు అమర్చారు. ఈ కారులో 360-డిగ్రీ కెమెరా సిస్టమ్, 10-స్పీకర్ల కాంటన్ ఆడియో సిస్టమ్, రిమోట్ పార్కింగ్, రివర్స్ అసిస్ట్ ఉన్నాయి. ఈ కారును భారత మార్కెట్లో ఎప్పుడు విడుదల చేస్తారనే దానిపై ఇంకా సమాచారం లేదు.

కారు ఇంజిన్‌లో కూలెంట్ అయిపోతే ఏమవుతుందో తెలుసా? తెలిస్తే జాగ్రత్త పడతారు..!

కారు ఇంజిన్‌లో కూలెంట్ స్థాయి తగ్గిపోవడం చిన్న సమస్యగా కనిపించినా, దాన్ని నిర్లక్ష్యం చేస్తే భారీ నష్టానికి దారితీయవచ్చు. ఇంజిన్ ఓవర్‌హీట్ కావడం నుంచి హెడ్ గాస్కెట్ దెబ్బతినడం వరకు అనేక సమస్యలు ఎదురుకావచ్చు. అందువల్ల కూలెంట్ స్థాయిని. కారు కొనుగోలు చేయడమే కాదు.. దాన్ని సరిగ్గా నిర్వహించడం కూడా ఎంతో ముఖ్యం. ముఖ్యంగా ఇంజిన్ పనితీరు, కారు జీవితకాలం పెరగాలంటే కొన్ని విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఇంజిన్ ఆయిల్, టైర్లు, బ్రేకులతో పాటు కూలెంట్ స్థాయిని కూడా ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి. అయితే చాలామంది కారు నిర్వహణలో కూలెంట్ ప్రాధాన్యతను పెద్దగా పట్టించుకోరు. ఇంజిన్ వేడెక్కి సమస్యలు ఎదురైనప్పుడు మాత్రమే దాని గురించి ఆలోచిస్తారు.వాస్తవానికి కారు ఇంజిన్‌ను సరైన ఉష్ణోగ్రతలో ఉంచడంలో కూలెంట్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది ఇంజిన్‌లో ఉత్పత్తయ్యే అధిక వేడిని బయటకు పంపడంలో సహాయపడుతుంది. సాధారణంగా నీరు, యాంటీఫ్రీజ్ లక్షణాలున్న ప్రత్యేక ద్రవాల మిశ్రమంతో కూలెంట్ తయారవుతుంది. అయితే కూలెంట్ స్థాయి బాగా తగ్గిపోయినా, పూర్తిగా అయిపోయినా ఇంజిన్ తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉంటుంది. మరి కూలెంట్ తగ్గితే ఎలాంటి సమస్యలు వస్తాయి? అలాంటి పరిస్థితి ఎదురైతే ఏం చేయాలి?

1. ఇంజిన్ అతిగా వేడెక్కుతుంది

కారు ఇంజిన్‌లో కూలెంట్ తగినంతగా లేకపోతే ముందుగా ఎదురయ్యే ప్రధాన సమస్య ఇంజిన్ వేడెక్కడం. ఇంజిన్ పనిచేసే సమయంలో అధిక ఉష్ణోగ్రతలు ఏర్పడతాయి. ఈ వేడిని నియంత్రించడంలో కూలింగ్ సిస్టమ్ కీలకంగా పనిచేస్తుంది. కూలెంట్ తగ్గినప్పుడు ఇంజిన్ నుంచి వేడిని తొలగించే సామర్థ్యం తగ్గిపోవచ్చు. దీంతో ఉష్ణోగ్రత సాధారణ స్థాయిని దాటి పెరిగే ప్రమాదం ఉంటుంది. ఫలితంగా డ్యాష్‌బోర్డ్‌పై ఉష్ణోగ్రత హెచ్చరిక కనిపించవచ్చు. కొన్ని కార్లలో హెచ్చరిక లైట్లు వెలగడం లేదా ఇంజిన్ పనితీరు తగ్గడం కూడా జరగవచ్చు. అందుకే ఇంజిన్ వేడెక్కుతున్నట్లు గుర్తిస్తే ప్రయాణాన్ని కొనసాగించకూడదు. సురక్షితమైన ప్రదేశంలో కారును ఆపి ఇంజిన్‌ను ఆఫ్ చేయాలి.

2. ఇంజిన్ హెడ్ గాస్కెట్ దెబ్బతినవచ్చు

కూలెంట్ కొరత కారణంగా ఇంజిన్ అతిగా వేడెక్కితే దాని అంతర్గత భాగాలపై అధిక ఒత్తిడి పడుతుంది. ముఖ్యంగా ఇంజిన్ సిలిండర్ హెడ్, బ్లాక్ మధ్య ఉండే హెడ్ గాస్కెట్ దెబ్బతినే ప్రమాదం ఉంది. హెడ్ గాస్కెట్ దెబ్బతింటే కూలెంట్, ఇంజిన్ ఆయిల్ లేదా దహన వాయువులు కలవడం వంటి సమస్యలు తలెత్తవచ్చు. దీనివల్ల ఇంజిన్ పనితీరు దెబ్బతినడంతో పాటు మరమ్మతుల ఖర్చు కూడా భారీగా పెరగవచ్చు. అయితే కూలెంట్ తగ్గిన ప్రతిసారీ హెడ్ గాస్కెట్ పాడవుతుందని చెప్పలేం. ఇంజిన్ ఎంత వేడెక్కింది, ఎంతసేపు ఆ పరిస్థితిలో పనిచేసింది అనే అంశాలపై నష్టం ఆధారపడి ఉంటుంది.

3. వాటర్ పంప్ పనితీరుపై ప్రభావం

కారు కూలింగ్ సిస్టమ్‌లో వాటర్ పంప్‌ది కీలక పాత్ర. ఇది ఇంజిన్, రేడియేటర్ మధ్య కూలెంట్ ప్రసరణ జరిగేలా చేస్తుంది. కూలెంట్ స్థాయి బాగా తగ్గిపోతే వ్యవస్థలో గాలి చేరడం, కూలెంట్ సరిగా ప్రసరించకపోవడం వంటి సమస్యలు ఎదురుకావచ్చు. దీంతో ఇంజిన్‌లోని కొన్ని భాగాలు అధికంగా వేడెక్కే అవకాశం ఉంటుంది. కూలింగ్ సిస్టమ్‌లో లోపాలు కొనసాగితే వాటర్ పంప్‌తో పాటు ఇతర భాగాలు కూడా దెబ్బతినవచ్చు. అందుకే కూలెంట్ పదేపదే తగ్గిపోతుంటే దాన్ని నింపడం మాత్రమే కాకుండా, లీకేజీ ఉందా? వాటర్ పంప్ సరిగ్గా పనిచేస్తోందా? అనే విషయాలను మెకానిక్‌తో తనిఖీ చేయించాలి.

4. థర్మోస్టాట్, రేడియేటర్ సమస్యలు రావచ్చు

ఇంజిన్ ఉష్ణోగ్రతను నియంత్రించడంలో థర్మోస్టాట్, రేడియేటర్ కీలకంగా పనిచేస్తాయి. థర్మోస్టాట్ ఇంజిన్ ఉష్ణోగ్రతకు అనుగుణంగా కూలెంట్ ప్రవాహాన్ని నియంత్రిస్తుంది. రేడియేటర్ ఇంజిన్ నుంచి వచ్చిన వేడిని బయటకు విడుదల చేయడంలో సహాయపడుతుంది. కూలెంట్ స్థాయి తగ్గినా లేదా కూలింగ్ సిస్టమ్‌లో గాలి చేరినా వేడిని సరిగ్గా నియంత్రించడం కష్టమవుతుంది. మరోవైపు థర్మోస్టాట్ పనిచేయకపోవడం, రేడియేటర్‌లో అడ్డంకులు ఏర్పడటం వంటి సమస్యలు కూడా ఇంజిన్ వేడెక్కడానికి కారణమవుతాయి. కాబట్టి ఇంజిన్ వేడెక్కినప్పుడు కేవలం కూలెంట్‌ను నింపితే సరిపోతుందని భావించకూడదు. మొత్తం కూలింగ్ సిస్టమ్‌ను తనిఖీ చేయించడం అవసరం.

5. ఇంజిన్‌కు భారీ నష్టం కలగవచ్చు

కూలెంట్ పూర్తిగా అయిపోయిన పరిస్థితిలోనూ కారును నడుపుతూ ఉంటే ఇంజిన్ ఉష్ణోగ్రత ప్రమాదకర స్థాయికి చేరుకోవచ్చు. తీవ్రమైన వేడి కారణంగా ఇంజిన్ భాగాలు వంకరగా మారడం, అంతర్గత భాగాలు దెబ్బతినడం లేదా ఇంజిన్ సీజ్ కావడం వంటి ప్రమాదాలు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో చిన్న సమస్య కాస్తా పెద్ద మరమ్మతులకు దారితీయవచ్చు. కొన్ని సందర్భాల్లో ఇంజిన్‌ను పూర్తిగా రిపేర్ చేయాల్సిన అవసరం కూడా ఏర్పడుతుంది. అంతేకాకుండా ప్రయాణం మధ్యలో కారు ఆగిపోతే రోడ్డుపై ఇతర వాహనాలకు ఇబ్బంది కలగవచ్చు. అందువల్ల కూలెంట్ హెచ్చరికను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకూడదు.



కారు కూలెంట్ అయిపోతే ఏం చేయాలి?

డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఉష్ణోగ్రత గేజ్ సాధారణ స్థాయిని దాటినా లేదా ఇంజిన్ ఓవర్‌హీట్ హెచ్చరిక కనిపించినా ఈ జాగ్రత్తలు పాటించాలి. కారును సురక్షితంగా ఆపండి: వీలైనంత త్వరగా రోడ్డుకు పక్కన సురక్షితమైన ప్రదేశంలో ఆపి ఇంజిన్‌ను ఆఫ్ చేయండి. ఇంజిన్ చల్లబడే వరకు వేచి ఉండండి: వేడిగా ఉన్న ఇంజిన్‌ను వెంటనే తెరిచి తనిఖీ చేయకండి. రేడియేటర్ క్యాప్‌ను తెరవకండి: ఇంజిన్ వేడిగా ఉన్నప్పుడు కూలింగ్ సిస్టమ్‌లో ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. క్యాప్ తెరిస్తే వేడి ఆవిరి లేదా కూలెంట్ బయటకు చిమ్మి తీవ్ర గాయాలు కలిగించవచ్చు. కూలెంట్ స్థాయిని తనిఖీ చేయండి: ఇంజిన్ పూర్తిగా చల్లబడిన తర్వాత మాత్రమే వాహన తయారీదారు సూచనల ప్రకారం రిజర్వాయర్‌లోని కూలెంట్ స్థాయిని పరిశీలించండి. అవసరమైతే నిపుణుల సహాయం తీసుకోండి: కూలెంట్ లీక్ అవుతున్నా, హెచ్చరిక మళ్లీ కనిపిస్తున్నా లేదా కూలెంట్ పూర్తిగా అయిపోయినా కారును నడపకుండా రోడ్డు సహాయ సేవలు లేదా మెకానిక్‌ను సంప్రదించండి.

ముఖ్యమైన విషయం: ఇంజిన్ వేడెక్కినప్పుడు వెంటనే చల్లటి నీటిని వేడి ఇంజిన్‌పై పోయకండి. కూలింగ్ సిస్టమ్‌లోకి నీరు లేదా కూలెంట్ జోడించాల్సి వస్తే ఇంజిన్ పూర్తిగా చల్లబడిన తర్వాత, వాహన తయారీదారు సూచనల ప్రకారమే చేయాలి. కూలెంట్ లేకపోవడానికి కారణం లీకేజీ అయితే కేవలం ద్రవాన్ని నింపడం సమస్యకు శాశ్వత పరిష్కారం కాదు.

వేసవిలో కూలెంట్ విషయంలో మరింత జాగ్రత్త అవసరమా?

వేసవిలో బయట ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటం, ట్రాఫిక్‌లో ఎక్కువసేపు నిలిచిపోవడం, కారు కూలింగ్ సిస్టమ్‌లో లోపాలు ఉండటం వంటి కారణాలతో ఇంజిన్ వేడెక్కే ప్రమాదం పెరగవచ్చు. అందుకే సుదీర్ఘ ప్రయాణాలకు వెళ్లే ముందు కూలెంట్ స్థాయి, ఇంజిన్ ఆయిల్, రేడియేటర్ ఫ్యాన్ పనితీరు, టైర్ల పరిస్థితి వంటి అంశాలను తనిఖీ చేయడం మంచిది. కూలెంట్ స్థాయి తరచూ తగ్గిపోతుంటే దాన్ని సాధారణ విషయంగా భావించకండి. కూలింగ్ సిస్టమ్‌లో లీకేజీ, రేడియేటర్ క్యాప్ సమస్య లేదా ఇతర లోపాలు ఉన్నాయేమో తనిఖీ చేయించండి. అలాగే ప్రతి కారుకు ఒకే రకమైన కూలెంట్ సరిపోదు. మీ వాహన తయారీదారు సూచించిన కూలెంట్‌ను మాత్రమే ఉపయోగించాలి. కారు ఇంజిన్‌లో కూలెంట్ స్థాయి తగ్గిపోవడం చిన్న సమస్యగా కనిపించినా, దాన్ని నిర్లక్ష్యం చేస్తే భారీ నష్టానికి దారితీయవచ్చు. ఇంజిన్ ఓవర్‌హీట్ కావడం నుంచి హెడ్ గాస్కెట్ దెబ్బతినడం వరకు అనేక సమస్యలు ఎదురుకావచ్చు. అందువల్ల కూలెంట్ స్థాయిని క్రమం తప్పకుండా తనిఖీ చేయడం, లీకేజీలను వెంటనే గుర్తించడం, ఇంజిన్ వేడెక్కినప్పుడు ప్రయాణాన్ని కొనసాగించకపోవడం చాలా ముఖ్యం. ఈ చిన్న జాగ్రత్తలు మీ కారును మంచి స్థితిలో ఉంచడంతో పాటు అనవసర మరమ్మతుల ఖర్చును తగ్గించడంలోనూ సహాయపడతాయి.